తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
5 సెప్టెంబర్ 2025
పేజీలు : 08






## నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

- సిపి, కలెక్టర్, కమీషనర్ లతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్....

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 4(జనంసాక్షి):** బల్దియా పరిధి లో నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ప్రాంతాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశాల మిగతా 11లో..

# మూల మలుపులు.. ప్రమాద పిలుపులు

- భీమదేవరపల్లి మండలంలో ప్రమాదకరంగా మారిన రహదారి
- చెట్లతో కప్పుకుపోయిన మలుపు
- ఎప్పుడైనా ప్రమాదాలు తప్పవన్న భయం...



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 04(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం కేంద్రం నుండి విశ్వనాథ్ కాలనీకి వెళ్లే రహదారి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది.రహదారి మలుపు వద్ద చెట్లు అధికంగా పెరిగి రహదారిని పూర్తిగా కప్పేయడంతో వాహనదారులు ఎప్పుడూ ఆందోళనతో ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానిని ఒకటి గుర్తించలేకపోవడంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని ప్రజలు చెబుతున్నారు.

**ప్రధాన రహదారిపైనే సమస్య..**

ఈ రహదారి కేవలం ఒక చిన్న కాలనీ రోడ్డే కాకుండా, ముల్కనూర్ హుజురాబాద్‌ను కలిపే ప్రధాన మార్గం. రోజు వందలాది వాహనాలు ఈ దారిలో ప్రయాణిస్తుంటాయి. గ్రామాల నుండి పట్టణానికి వెళ్లేవారు విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు అందరూ ఈ రహదారినే వాడుతున్నారు. ఇంత ప్రధానమైన రహదారిపై చెట్లు పెరిగి దారి కనిపించకుండా మారిపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. స్థానికులు మాట్లాడుతూ ప్రతి రోజూ ఈ దారిలో ప్రయాణిస్తాం. కానీ మలుపు వద్ద చెట్లు పూర్తిగా రహదారిపైకి వంగిపోవడంతో ఒక వాహనం ఎదురుగా వస్తే గమనించడం కష్టమవుతోంది. ఇది ఇలా కొనసాగితే ఎప్పుడైనా ప్రాణాంతక ప్రమాదం జరిగే అవకాశముంది అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని సార్లు చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు మిగతా 11లో..

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోము..
- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 4(జనం సాక్షి):** వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంఏర్పాటు చేశారు. గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ 1950 ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నందు సుగాలిలు ప్రకాశం గుంటూరు జిల్లాల్లో మాత్రమే ఉండేవారనీఅన్నారు. లంబాడి లు ఎవరు లేరని ఆయన అన్నారు. 1956 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుగాలీ లు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్ గా మాత్రమే పేర్కొన్నారు.ఎస్టి హెూదా లేదని తెలిపారు. 1976 భారత పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్108 అనుసరించి,భారతదేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు లోక్ సభ ఎస్సీ ఎస్టీ సీట్లను పెంచుట కొరకు చర్చ జరిగిందనీ అన్నారు.ఏదైనా కులం ఒక ప్రాంతంలో ఉండి వేరొక ప్రాంతంలో అదే కులంలో లేక పోతే ఆ కులాలకు ప్రాంతం యెక్క రిజర్వేషన్ వర్తించదని తెలిపారు.ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు లంబాడాలకు ఎస్టి హెూదా కల్పించే క్రమంలో నోటిఫికేషన్, ప్రజా అభిప్రాయ సేకరణ కూడా పాటించలేదని అన్నారు,లోక్ సభ మరియు రాజ్యసభ నందు చేర్చాలేదు కమిషన్ రిపోర్టు కూడా లేదనీ, కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివో 149 ద్వారా కలిపినట్లు చూపిస్తుంది. ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. 2003 లో సుగాలి ,బంజారా, లంబాడాలను కలిపినట్లుగా మరల చూపించి,లంబాడాలను 1976 లోనే కలిపినట్లయితే మరల కలపవలసిన అవసరం ఏం వచ్చిందనీ సూటిగా ప్రశ్నించారు? కానీ ఆర్టికల్ 342 ప్రకారంగా లీగల్ ప్రాసెసింగ్ జరగలేదు. ఏ పార్లమెంటు బిల్ లో మిమ్మల్ని కల్పినట్లు ఉందో చూపించాలి ఏద్దేవ చేశారు. ఇలా కలిపిన క్రమంలోనే విచ్చలవిడిగా లంబాడీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోకి వలసలు పెరిగాయని అన్నారు. 1971లో ఆదివాసి జనాభా చూస్తే 2,85,226 ఉండేవారని, మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి తెలివి లేదంటావా! రాజ్యాంగబద్ధంగా అన్ని డాక్యుమెంట్లను తీసుకొని, మీరు ఎస్టీ జాబితాలోకి పార్లమెంట్ ద్వారా రాలేదని స్పష్టంగా తెలుసుకొని తన తెలివితేటల తోటి మీ భర్తం పట్టడానికే సుప్రీంకోర్టులో కేసు వేశారు? చూద్దాం మీ అక్రమ ఆగడాలు ఎంతకాలం కొనసాగుతాయో? దొడ్డిదారి దొంగల తాటాకు చప్పట్లకు ఎవరు భయపడరని, మళ్లీ ఆదివాసి గుడాల నుండి లంబాడా ఉద్యోగులందర్నీ పారదోలడానికి సంసిద్ధంమవుతున్నామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదివాసియులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- మరొకరికి కాళ్లు విరిగి తీవ్ర గాయాలు



**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** జాతీయ రహదారి క్రాస్ చేస్తుండగా అతివేగంగా ఆర్టిసి బస్సు ఢీకొట్టడంతో ఒక మహిళ అక్కడికక్కడే మృతి మరో మహిళకు రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలైన సంఘటన గూడె ప్పాడు క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన గాజుల అరుణ 40, శాయంపేట మండలానికి చెందిన ప్రమీల 45 ఇద్దరు ఆత్మకూరు మండలం గూడెప్పాడు సమీపంలోని ఎన్ ఎస్ ఆర్ పాల డైరీలో పనిచేస్తున్నారు. రోజువారీగా పాల డైరీ కేంద్రం కు వచ్చి పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్ళుతున్న క్రమములో జాతీయ రహదారి క్రాస్ చేస్తుండగా హనుమకొండ నుంచి పరకాల కు వెళు తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా ఢీకొట్టడంతో గాజుల అరుణ అక్కడికక్కడే మృతి చెందారు. గాజుల ప్రమీల పర్లాంగు దూరంలో ఎగిరిపడి రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు, ఆత్మకూరు సిఐ సంతోష్ కు సమాచారం అందించడంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. గాజుల అరుణ ది శాయంపేట మండలం పత్తిపాక గ్రామం, ప్రమీల శాయంపేట మండల కేంద్రానికి చెప్పిన మహిళగా స్థానికులు తెలిపారు. సీఐ సంతోష్ కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మత్తులో కలుపు మందు సేవించి వృద్ధుడు మృతి

**నర్సింహులపేట, ఏప్రిల్ 4, (జనం సాక్షి):** నర్సింహులపేటలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇర్రీ బిక్సం(63) తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ మద్యం మత్తులో కలుపు మందు సేవించి మృతి చెందాడు. ఇర్రీ యాకుబ్ (35) అనే కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, బిక్సం కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ మద్యం అలవాటు పాలయ్యాడు. ఏప్రిల్ 3వ తేదీ మధ్యాహ్నాం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, మద్యం మత్తులో జీవితం పట్ల విసుగుతో కలుపు మందు సేవించినట్లు తెలిసింది. వెంటనే మహబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే సాయంత్రం మృతి చెందాడు. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ స్ఐ సురేష్ కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పండుగలు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలి



సెప్టెంబర్ 04( జనం సాక్షి) గురువారం మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని అంజనీ పుత్ర రి యల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పోలీసు అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనం తరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనే జింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహి ంచుకోవాల న్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ... సామాజిక సేవలో ఆంజనేపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఎల్ల ప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు తదితరులు పాల్గొన్నారు

## జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు:డా. సర్వేపల్లి రాధాకృష్ణన్



ముధోల్, సెప్టెంబర్ 04( జనం సాక్షి) నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని శ్రీ అక్షర పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆది యుగం నుంచి ఆధునిక యుగం వరకు జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు, సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఒక గురువు మాత్రమేనని అన్నారు. గురువు అంటే చీకటి నుంచి వెలుగులోకి మన జీవనాన్ని ప్రకాశింప జేసి, విద్యాబుద్ధులు నేర్పే ఏకైక వ్యక్తి గురువే అన్నారు. అలాంటి గుణాలు కలిగినటువంటి సర్వగుణ సంపన్నుడు మన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అని కొనియాడారు.అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఈరోజు దేశవ్యాప్తంగా సర్వేపల్లి రాధాక ృష్ణన్ పుట్టినరోజున ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకుం టారు. అలాగే మన పాఠశాలలోని ఉపాధ్యాయులు ఆయన బాటలో నడిచి విద్యార్థులను భావితరాలకు మంచి దేశ పౌరులుగా తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు తమకు పాఠాలు నేర్పే గురువుల గురించి తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుని లను, ఉపాధ్యా యులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, అకాడమీకి ఇంచార్జ్ మధు షిండే, ఉపాధ్యాయులు సంతోష్, మహేందర్, ప్రకాష్, మహేందర్ , పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన సింగరేణి

### అవార్డు అందుకున్న సీఎం డి బలరాం నాయక్




భూపాలపల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి చేతులు మీదుగా సింగరేణి గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన అందుకుగాను ముంబైలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో సింగరేణి సిఎండి బలరాం నాయక్ పాల్గొని అవార్డులు స్వీకరించారు. గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థా యిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భ గనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. దీనిపై చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం. అని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



## అన్ని వృత్తులలోకెల్లా పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

### గాదె అనిత దేవి మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి

మరిపెడ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనిత దేవి,సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం రాంచంద్రు గార్లు హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి అనితాదేవి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.సునీల్ కుమార్, ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటే శ్వరరావు,సందీప్ ఆదిలక్ష్మి,సారిక,యాకయ్య విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి 516 రకాల పిండివంటలతో నైవేద్యం సమర్పణ



పాలకుర్తి, సెప్టెంబర్ 04 (జనం సాక్షి) జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని ఘనపూర్ రోడ్ లో 'గజానన ఉత్సవ సమితి' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం మహిళలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో 516 రకాల పిండి వంటలు, స్వీట్లతో తయారు చేసిన నైవేద్యాన్ని గణనాథునికి సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అత్యంత భక్తి పారవశ్యంతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి. నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తమ్మి స్రవంతి, చారగొండ్ల వనిత, బొమ్మ గాని ప్రియాంక, రాము, సత్తిబాబు, అల్లాడి వెంకన్న, కృపాకర్, రత్నాకర్, తమ్మి రమేష్ లు పాల్గొన్నారు.

# వనిత టీ స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 04 ( జనం సాక్షి ) :స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యా లయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించిన రాజమ్మను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. అందరికి రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెంద డంతోపాటు తోటి మహిళల కు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భం గా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకంద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధి కారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, భద్రతకు, ఆర్థిక సావ లంబనకు పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్పన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విజయశ్రీ, డిపిఎం సతీష్ ఏపీఎం ప్రసాద్ రావు, మండల సమా ఖ్య అధ్యక్షురాలు బేతి మంజుల, కార్యదర్శి వివో ఏలు ,వివో అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## గ్రామాలలో గణనాధుని ప్రత్యేక పూజలు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు

మహా ముత్తారం సెప్టెంబర్ 04( జనం సాక్షి) గ్రామాలలో గణపతి మండపాల వద్ద టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శీను బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండలంలోని కొర్లకుంట, యమన్ పల్లి, మహా ముత్తారం, వజినే పల్లి గ్రామాలలో గణనాధుని ఏర్పాటు చేయగా మండల కార్యకర్తలతో కలిసి వచ్చి గ్రామస్తులందరిని చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు 2 లక్షల రూపాయల పూర్తి రుణ మాఫీ చేయాలి



**లకెట్టిపేట, సెప్టెంబరు 03 జనం సాక్షి**రైతులు ఎదుర్కొంటున్న యూరియ సమస్యను పరిష్కరించి రైతులకు యూరియ అందుబాటులోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల పూర్తి రుణ మాఫీ, కౌలు రైతులకు 12 వేల రూపాయల, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షట్టిపేట పట్టణం లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రఘునాథ్ వెరబెల్లి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్కూర్ చౌరస్తాలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ఉత్కూర్ చౌరస్తా నుండి తాహసీల్దార్ కార్యాలయానికి వరకు బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి తాహసీల్దార్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంగా వల్లనే రైతులకు యూరియ దొరకడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కృత్రిమంగా యూరియ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలతో అమ్ముతున్నారని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సరిపడా యూరియా ఆడించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇప్పటి వరకు మహిళలకు నెలకు 2500 రూపాయలు, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలుకు నోచుకోలేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని అదే విధంగా రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, ఎనగందుల కృష్ణ మూర్తి, ముత్తె సత్తయ్య, రమేష్ జైన్, గుండా ప్రభాకర్, బొప్పు కిషన్, బియ్యాల సతీష్ రావు, మాధవరపు వెంకట రమణ రావు, సామ వెంకట రమణ, బొక్కనపల్లి సతీష్, రాజేందర్, రాజా గురువయ్య, వేముల మధుకర్, తులసి, తోట సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయిస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4( జనం సాక్షి)**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరు చేయిస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎంపీడీవో కోట ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కల ఎంతో ముఖ్యమని, ఆ కల నెరవేర్తే అంతకంటే వేరే గొప్ప ఏముంటుందని అన్నారు. ఇందిరమ్మ ఏళ్ల కింద మంజూరైన ఐదు లక్షలతో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం మరో లక్ష రూపాయలు రుణ సహాయం కింద అందిస్తుందని అన్నారు. ఇందుకోసం గ్రామ కార్యదర్శులు, ఇతర సిబ్బంది సహాయం తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మలబ్దారులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలో 700 ఇండ్లు నిర్మాణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో కోట ప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారులు 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఒకసారి ఇంటి నిర్మాణం కోసం మార్కౌట్ చేసిన తర్వాత స్థల మార్పిడి కుదరదని పేర్కొన్నారు. లబ్ధిదారులకు బిల్లులను దఫాలవారీగా వెంట వెంటనే చెల్లించబడతాయని, ఈ విషయం గుర్తుంచుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుల్ల అశోక్, గన్నారం మాజీ సర్పంచ్ దోతుల శ్రీనివాస్, పంచాయతీల కార్యదర్శి లు, ఇందిరమ్మ లబ్దారులు పాల్గొన్నారు.

# మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జక్క అశోక్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4(జనం సాక్షి):** మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని ఎల్లయ్య గూడెం గ్రామానికి చెందిన బొల్ల నర్సయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే జల్లి గ్రామంలో చెట్టబోయిన నరసింహస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు.వారి మృతదేహాల పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజ్ మనోజ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురుబోయిన సాంబయ్య, భాషబోయిన రామలింగం, మంద రవికుమార్, కుక్కల రామచంద్రు, జక్క అశోక్, కొర్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై పోలీసుల చర్యలు



**భీమదేవరపల్లి, సెప్టెం బర్: 04(జనం సాక్షి)** పోలీసులు నెంబర్ ప్లేట్స్ లేకుండా రహదారులపై తిరిగే వాహనాలపై కఠిన చర్యలు ప్రారంభిం చారు. భీమ దేవరపల్లి మండలంలోని గురువారం రోజు ప్రత్యేక తనిఖీలలో భాగంగా, ముల్కనూరులో రోడ్లపై నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్న పలు రెండు చక్రాల వాహనాన్ని పోలీసులు జప్తు చేశారు.వాహనాలను స్వాధీనం చేసుకున్న అనంతరం ముల్కనూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై యజమానులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనంపై నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణించడం చట్ట విరుద్ధమని,దీనివల్ల నేరాలు పెరిగే అవకాశముందని ఎస్సై రాజు, యజమానులకు వివరించారు.తర్వాత వారు సరైన నెంబర్ ప్లేట్లను అమర్చించి, విధించిన జరిమానాలను చెల్లించిన తరువాత మాత్రమే వాహనాన్ని తిరిగి ఇచ్చారు.అనంతరం ముల్కనూర్ఎస్సై రాజు మాట్లాడుతూ,రోడ్డు భద్రత దృష్ట్యా వాహనాలపై నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు పోలీసుల ఈ చర్యను స్వాగతిస్తూ,రోడ్లపై నిబంధనలు పాటించేలా క్రమశిక్షణ పెరుగుతుందని అభిప్రాయపడ్డాడు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి



**పాలకుర్తి, సెప్టెంబర్ 04(జనంసాక్షి)** బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని గురువారం మండలంలోని చెన్నూరు మహర్షి విద్యాలయంలో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కోప్ సంస్థ బాధ్యులు దూసరి తరుణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బాల్య వివాహాలపై అవగాహన ఉండాలని సూచించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలు, 21 సంవత్సరాల లోపున్న బాలురకు వివాహాలు చేస్తే బాల్య వివాహ నిషేద చట్టం ప్రకారం బాల్య వివాహంగా పరిగణిస్తారని తెలిపారు. అటువంటి వివాహాలు చేస్తే శిక్షార్హులని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్న తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, 100 పోలీసులకు సమాచారం అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, పీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్ వెంటనే పూర్తి చేయించాలి

## ఎమ్మెల్యేను కలిసిన మాజీ సర్పంచ్ బాల్రెడ్డి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 4 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలం ఆలింపుర్ గ్రామంలోని సర్వీస్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలి మరియు ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును క్రమబ ద్ధీకరించాలని మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎన్ ఎన్ హెచ్ ( డి ఈ)తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని చెప్పారని సర్పంచ్ అన్నారు. ఇప్పటి వరకు ఆ రోడ్డులో మూలమలుపు వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయని, తరచూ పైప్ లైన్లు డ్యామేజ్ అయి ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చామని వెంటనే సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు

# ఉపాధ్యాయులకు సన్మానం



**లకెట్టిపేట, సెప్టెంబరు 04జనం సాక్షి** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలు సందర్భంగా లక్షెట్టిపేట్ మండల్ ముల్లల గూడలోని ఎంపీపీ ఎస్ స్కూల్లోని ప్రదానోపాధ్యాయులు రామగి రి దిలీప్ , ఉపాధ్యాయులు బండ శ్రీనివాస్, పుష్పలత, రాజమణి ను హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ వారు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ అధ్యక్షులు బొడ్డు రవి జోసఫ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, రేపు రాబోయే తరానికి అత్యంత విలువలు కలిగిన పౌరులను దేశానికి అందించడంలో ప్రధాన పాత్ర కేవలం ఉపాధ్యాయులు మాత్రమే పోషిస్తున్నారని ఉపాధ్యాయ వృత్తి జీవితములో అత్యంత గౌరవప్రదమైనదని ఉపాధ్యాయుల పట్ల పిల్లలు విధేయత కలిగి సాగిపోవాలని సూచించారు.... ఈ సమాజాన్ని ప్రభావితం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని హితవు పలికారు... ప్రపంచంలో ఏ స్థాయిలో నిలబడినా దాని వెనకాల ఉపాధ్యాయులు పోషించిన పాత్ర గొప్పదని ఉపాధ్యాయులను కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం మన గురువులను సత్కరిస్తూ... వాళ్ళ రుణం తీర్చుకునేందుకు ఎల్లవేలల సిద్ధంగా ఉండాలని విద్యార్థి లోకానికి సందేశమిచ్చారు...ఈ కార్యక్రమంలో భాగంగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ అధ్యక్షులు బొడ్డు రవి జోసఫ్, శనిగారంల్ల ప్రభుదాస్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు...

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి.

**కాళేశ్వరం , సెప్టెంబర్ 05, ( జనం సాక్షి)** భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఆదేశాలనుసారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద వినాయక నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కాళేశ్వరం గోదావరి నదిలో వినాయక నిమర్జనం నిమిత్తం జిల్లా నుండి 05 గురు సిఐలు,పదిమంది ఎస్సైలు, 250 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారు అని తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, వినాయక నిమజ్జనం కొరకు కాళేశ్వరం గోదావరి నదిలో నిమర్జనం చేయుటకు వచ్చే భక్తులు పోలీస్ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వాహనాలకు డిజె సౌండ్ బాక్స్ లాంటివి పెట్టకుండా ఉండాలని, వెహికల్స్ కండిషన్ లో ఉండేటట్లు, త్రాగి వాహనం నడపకూడదని, వాహనం డ్రైవర్ సీనియర్ డ్రైవర్ గా ఉండేటట్లు చూసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు

### డీసీపీ - రాజా మహేంద్ర నాయక్



**పాలకుర్తి, సెప్టెంబరు 04( జనంసాక్షి)** వినాయకుల నిమజ్జ నం ప్రశాంతంగా జరిగేలా చర్యలుతీసుకోవాలని జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణపతులను నిమజ్జనం చేసే కోనమ్మ కుంటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుల నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం రాత్రి వరకు పూర్తి చేయాలని, అదే విధంగా ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా అదిశలో పోలీస్ సిబ్బంది పని చేయాలని సూచించారు. చిన్న పిల్లలను చెరువుల వద్దకు రానివ్వకూడదని సూచించారు. శోభాయాత్ర సమయంలో విద్యుత్ తీగలకు తగులకుండా నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా బందోబస్తు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని అన్నారు. చెరువుల వద్ద లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

## ప్రజల మౌలిక సదుపాయాలపై దృష్టిసారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా మినరల్ డెవలప్మెంట్ నిధులు సమర్ధవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి మేనేజింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. పారిశ్రామికీకరణ వల్ల ప్రభావితం అవుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలికసదుపాయాలైనఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని నిధులు వినియోగించాలని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, పారదర్శకతతో అమలు చేయాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.ఎఫ్.టి మేనేజింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని అలాగే, ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. నిధుల వినియోగంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ బాబూరావు, మైనింగ్, సంక్షేమ, వ్యవసాయ,విద్యా,వైద్య అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థతతో ఎరువుల కొరత రైతులు ఆగ్రహం



**భీమదేవరపల్లి సెప్టెంబర్:04(జనం సాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరతను సృష్టించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత బహిర్గత ́మైందని బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఇంచార్జ అడ్వకేట్ తాళ్లపల్లి కుమార్ మండ ి పడ్డారు .భీమదేవరపల్లి మండలం ములకనూరులో గురువారం ఆయన మాట్లాడుతూతొమ్మిది సంవత్సరాలపాటు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నాయకత్వంలో వ్యవసాయరంగం ఎటువంటి అంతరాయం లేకుండా ముందుకు సాగిందని,రైతు సంక్షేమం కోసం సతత కృషి జరిగిందని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతు న్నాయని, ఎరువులు దొరకని పరిస్థితి ఏర్పడిందని కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తూ అసెంబ్లీలో 365 పేజీల రిపోర్టు ప్రవేశపెట్టినప్పటికీ, ఎక్కడా అక్రమాలను నిరూపించలేకపోయిందని విమర్శించారు.రెండు పిల్లర్లలో చిన్నపాటి మరమ్మతులు చేస్తే సాగునీరు నిరంతరాయంగా అందుతుంది.కానీ ప్రజల ప్రయోజనాల కన్నా అబద్ధపు ప్రచారానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది అని ఆయన ఎద్దేవా చేశారు.సాగునీరు సమయానికి అందించాల్సిన సమయంలో సముద్రంలో నీరు వృథాగా కలుస్తోంది.ఇది కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనం అని తాళ్లపల్లి కుమార్ తెలిపారు.రైతు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసిన బిఆర్ఎస్ పాలననే ప్రజలు విశ్వసిస్తారని, కాంగ్రెస్ బురదచల్లే రాజకీయాలు విఫలమవుతాయని ఆయన ధ్వనించారు.

## అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు : ఎమ్మార్వో రవీందర్




**మంగపేట సెప్టెంబర్ 04(జనంసాక్షి)** మండలంలోని పలు మీసేవ కేంద్రాలను స్థానిక తహశిల్దార్ తోట రవీందర్, ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ లతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ఈఎస్డి గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపాలి అని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్ , భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగోలు తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు.కళ్యాణ లక్ష్మి, డేటా ఆఫ్ బర్త్, డెత్ సర్టిఫికెట్ల లలో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో తాహసిల్దార్ తోట రవీందర్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4(జనం సాక్షి):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ అన్నారు.మండలంలోని లింగాపురం, కోనాపురం గ్రామాల్లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లింగాపురం, కోనాపురం గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా మచ్చిక కుమారస్వామి, కల్లెపు రాజశేఖర్, కోనాపురం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉప్పుల యుగేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు గుగులోతు ఈర్య నాయక్, మల్లారెడ్డి, మండల కార్యదర్శులు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మాందాటి కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, మాజీ ఎంపీటీసీ రమాబాయి మైబు సింగ్ రాథోడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహరాములు, కుండె కుమారస్వామి, పురం మల్లయ్య, తప్పెట స్వామి, బొడ్డుపెల్లి రవి, మైదం అనిల్, అమ్మి రెడ్డి జయకుమార్, వరంగంటి బాబు, కమలాకర్, తాళ్లపల్లి స్వామి, నరిగే శ్రీనివాస్, గొట్టే శివకుమార్, చెలగోల దూడయ్య, లింగాచారి, సంపత్, రవి, కల్లెపు రవి, కల్లెపు హరికృష్ణ, రవి, సంపత్, లింగమూర్తి, ఎడ్ల కోమాల్ రెడ్డి, కొమురయ్య, పైస కొమ్మాలు, వెల్దె సదానందం, బుర్రి అశోక్, మైదం రాకేష్, ఉప్పుల యుగేందర్, తాండ్ర సుకుమార్, ఈర నవీన్, పోచంపల్లి మహేష్, ప్రభాకర్, పైస కొమ్మాలు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గొడవలు వద్దు-రాజీలు ముద్దు



**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్04(జనం సాక్షి):%-** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి.ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి. మీరే తేల్చుకోడి వివాదాలు కావాలా? రాజీలు కావాలా?మీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ గురువారం నుండి 13 సెప్టెంబర్ 2025వ తేది వరకు జెఎఫ్సిఎం ములుగు కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉంది. కావున మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడును.. 1,యాక్సిడెంట్ కేసులు2,కొట్టుకున్న కేసులు3,చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు4,వివాహ బంధానికి సంబంధించిన కేసులు5,చిన్నచిన్న దొంగతనం కేసులు మరియు ఇతర రాజీపడ్డ దగ కేసులు, మొదలైనవి.ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని జెఎఫ్సిఎం ములుగు కోర్ట్ కు రావాలి.

## గురుబ్రహ్మ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ మాధవి



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్0 4,(జనంసాక్షి)** హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో. ప్రతి ఏటా ప్రధానం చేసే శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025-26 గాను గురు బ్రహ్మ అవార్డు ను నిర్మల్ పట్టణంలోని స్థానిక వశిష్ట హై స్కూల్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవికి ప్రదానం చేశారు. విద్యారంగంలో చేస్తున్న కృషికి గాను ,తనలో ఉన్న నైపుణ్యాలను గుర్తిస్తూఈ అవార్డును ప్రదానం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాధవిని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు

## ఆయన కళ్ళు సజీవం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి)** ఆయన కళ్ళు సజీవంగా ఉన్నాయి. మరణించిన కూడా మరో ఇద్దరికి చూపునిచ్చి రెండు జీవితాల్లో వెలుగునిచ్చాడు. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తికి చెందిన డోలి కృష్ణమూర్తి గురువారం ఉదయం సికింద్రాబాద్ బృందావన్ కాలనీలో అనారోగ్యంతో మరణించాడు. జనహిత సేవా సమితి సభ్యుడు డోలి సుకుమార్ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు నేత్రదానం కోసం వివరించగా, కుటుంబ సభ్యులు భార్య డోలి పుష్ప, కుమారులు నాగేంద్ర ప్రసాద్, సాయికృష్ణ పుట్టెడు దుఃఖం లోనూ నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానానికి అంగీకరించారు. డోలి సుధీర్ పర్యవేక్షణలో సదశయా ఫౌండేషన్ సహకారంతో వాసన్ ఐ బ్యాంక్ సిబ్బంది నేత్రాలని స్వీకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ నేత్రదాత డోలి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు, నేత్రదానం కోసం అవగాహనా పరిచిన సభ్యులు డోలి సుకుమార్, డోలి సుధీర్ లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రికి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు యూరియా. బస్తాలు దొరకక నానా ఇబ్బందులు గురవుతున్నారని మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. గురువారం ముఖ్యమంత్రి కి. వ్యవసాయ శాఖ మంత్రి కి లేఖ రాసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు ఆయన విలేక రులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా యూరియా కొరత స్పష్టంగా కనిపి స్తుంది. తెలిపారు ప్రభుత్వం ముందు చూపు లేక నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా క్యూ లైన్లు, రోడ్లపైన రైతన్నలు దర్న నమిస్తున్నారు.వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజక వర్గం లో ఈ సమస్య ఇంకా తీవ్రంగా ఉంది. కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల అన్నదాత రోడ్డు పాలు కావలసి వచ్చింది. అన్నారు అన్నం పెట్టే అన్న దాత నేడు అరిగోస పడుతున్నారు. దీనికి ముమ్మా టికీ కారణం ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వ మే. యూరియా కేంద్రాల వద్ద హృదయ విధారక దృశ్యాలను నేడు తెలంగాణ సమాజం చూస్తుంది. లేఖలో పేర్కొన్నారు అర్ధరాత్రి పిఏసిసి సెంటర్ వద్ద దోమల లో ఒక యూరియా బస్తా కోసం నెల రోజు లుగా రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. పసిపాప నుంచి పండు ముసలివాళ్ళ వరకు నేడు క్యూ లైన్లో నిల్చొవలసిన పరిస్థితి దాపురించింది. ఆనాటి రోజులు తెస్తాను, ఇందిరమ్మ రాజ్యం తెస్తాను అంటూ నిజంగానే ఆనాటి రోజు లను తీసుకువచ్చింది మీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంది రమ్మ రాజ్యమంటే రైతులను అరిగోస పెట్టడమే ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది ఏళ్లలో రైతులకు యూరి యా కొరత లేకుండా చేశారు. దర్జాగా రైతులు వ్యవసాయం చేశారు. మీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే రైతుబంధు ఎగవేత, రుణమాఫీ ఎగవేత, బోనస్ మాటలు బోగస్ గా మారాయి. నేడు యూరియా ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. చాలా చోట్ల రైతులు అస్వ స్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం మీ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించడం ముందు చూపుతో ఆలోచించకపో వడం.. రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న కనీస ం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. నియోజ కవర్గాల్లో యూరియా కొరతపై ఇప్పటివరకు ఎలాం టి సమీక్షలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.. 50 పైచిలుకు సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన మీరు కనీసం రైతులకు నాలుగు యూరియా బస్తా లు ఇవ్వలేకపోతున్నారు. తెలిపారు నేడు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే తీవ్రమైన బాధ కలు గుతుంది. యూరియా లేక పంటలు ఎర్రబడుతు న్నాయి. పంటను కాపాడుకోవడం కోసం రైతులు



రోజుల తరబడి యూరియా సెంటర్ల వద్ద పడిగా పులు కాస్తున్నా ఒక్క బస్తా కూడా దొరకక కన్నీరు పెట్టుకుంటున్నారు.వరంగల్ జిల్లాలో ఈ కొరత మరింత ఎక్కువ ఉంది. జిల్లాలో 50 వేల మంది రైతులు రోజు యూరియా కోసం రోడ్డెకుతున్నారు.. నర్సంపేట నియోజక వర్గం లో రోజు 15 వేల మంది రైతులు యూరియా కోసం రోడ్లపైకి వస్తున్నా రు.. ఇంత జరుగుతున్న జిల్లా మంత్రుల నుండి కనీస స్పందన లేదు.జిల్లా, నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించలేదు.. ఇకనైనా ప్రభుత్వం తక్షణ మే స్పందించి వ్యవసాయం యూరియా కొర తపై సమీక్షలు నిర్వహించి జిల్లాకు, నర్సంపేట నియోజక వర్గానికి డిమాండ్ మేర యూరియా అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కాళేశ్వరం , సెప్టెంబర్ 05 , (జనంసాక్షి):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయం తి సందర్భంగా భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను పూ ల మాలలు ,శాలువాలతో సత్కరించి ఉపాధ్యాయుల గొప్పత నాన్ని, త్యా గాల్ని కొనియాడారు. భారత దేశపు రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ జీవితం మొత్తంలో ఉపాధ్యాయుడిగా చేసిన సేవలే అత్యంత తృప్తి నిచ్చాయని తన జీవిత చరిత్రలో రాసుకున్న సందర్భాన్ని ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు.ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యా యులకు ప్రత్యేకమైన రోజని ప్రధానోపాధ్యాయులు ఆర్ అనిల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల గురించి కవితలు పాటలు వినిపించి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్, లచ్చయ్య,అనిల్ కుమార్, సమ్మయ్య, షాజహాన్, అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మహా గర్జన సభ విజయవంతం చేయండి

- ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** రేపు బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలో నిర్వహించే మందకృష్ణ మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ పిలుపుని చ్చారు. గురువారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగే సామాజిక పింఛన్ లబ్ధిదారులు అయిన వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేయూత లబ్దిదారులు మహా గర్జన సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక పింఛన్లను పెంచుతాని హామీ ఇచ్చి మీన మేషాలు లెక్కిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మెడలు వంచి సామాజిక పింఛన్ల పెంపు కోసమే సభ ఏర్పా



టు చేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు జీల కర్ర శంకర్, రత్నం ఐలయ్య, ఇడిగిరాల అరుణ్, లింగంపల్లి మల్లేష్, లింగంపల్లి తిరుపతి, పొన్నాల కమలాకర్, లింగంపల్లి రాజేష్, నానయ్య, రాజం, లింగయ్య, పున్నం, అంకులు, లస్మయ్య, మల్లయ్య, రాజం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్ నిమజ్జన శోభాయాత్రకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**సారంగాపూర్, ఆగస్టు4 (జనంసాక్షి):** హిందూ ఉత్సవ సమితి - జాం ఆధ్వర్యంలో నిర్మల్ నియోజకవర్గ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి కలిసి జాం గ్రామంలో నిర్వహించే భవ్యమైన వినాయక నిమర్జన శోభయాత్ర కు రావలిసిందిగా కోరారు. తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కరిపే విలాస్ సమితి సభ్యు లు తిరుమల చారి, జంగం నవీన్, దాసరి ప్రశాంత్, బాలస్వా నవీన్, ధాత్రిక రాము, పొలాస మధుకర్, సామల దిలీప్, కరిపె వినోద్, అల్లాడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు



**శాయంపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామం లోని సియస్ఐబిజెయం ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినా న్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జాన్ చేరియన్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గురువులను ఎప్పుడూ గౌరవించుకోవాలని, వారి త్యాగ పూరితమైన బోధలను అనుసరించి మం చి జ్ఞానవంతులుగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించి బహుమతుల ను అందించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు రాజునా యక్, రాజన్న, బిజయ్, సామెల్, ప్రవళిక, శైలజ, ఉమ, శృతి, జెస్విన్, లిబి విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని

- ఎస్సై గోవర్ధన్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 04(జనంసాక్షి):** నేడు, రేపు జరిగే వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై గోవ ర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద చేస్తున్న నిమజ్జన ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు సూచిం చారు. వినాయక నిమజ్జన ఊరేగింపుల్లో డిజేలు, మ్యూజికల్ సిస్టం వాడకా న్ని నిషేధించినట్లు చెప్పారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఊరేగి ంపులు చేసుకోవాలన్నారు. రంగులు చల్లుతూ, బాణ సంచాలు కాలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని సూచించారు. పోలీస్ శాఖ నిబంధనల ప్రకారం నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నెరడిగొండ సెప్టెంబర్4 (జనంసాక్షి):** రిజర్వేషన్ల అమలు కోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు మండలంలోని వడూర్ గ్రామ బీసీ నాయకులు గురువారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమంలో హో జరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనేనని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకున్న ఈ చర్య పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కి ంగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ పాల శంకర్ దరందాస్ మహేందర్ కొప్పుల ఉషన్న గంగారెడ్డి బోలెశెట్టి రాములు సాంగు భోజన్న పాల వెంకటరమణ గుడ్ల పెద్ద బాపు కొప్పుల భోజన్న ప్రవీణ్ వడూర్ బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా

- రైతులు ఆందోళన వద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట ,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న బీఆర్ఎస్ నాయకులు నేడు రైతు సమస్యలపై మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ సమస్యలు, నానో యూరియా వాడకం కోసం యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు. కానీ రాజకీయ లబ్ధి పొందడం కోసం రైతులను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి కి హితవు పలికారు. తాలు,తేమ పేరుతో దోచుకోవడంతో పాటు రైతులపై అక్రమ కేసులు పెట్టించిన హీన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో శాయంపేట పిఏసిఎస్ లో లక్షల్లో జరిగిన అవినీతి జరిగిందని అధికారులు నోటీసులు ఇచ్చారు. వెంకటరమణా రెడ్డి కి నిజంగా రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే అవినీతి సొమ్మును రికవరీ చేయించి చిత్తశుద్ధి చాటుకోవాలని సవాల్ విసిరారు. ధర్నా పేరుతో డ్రామాలు చేసి, ఇష్టాను రీతిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత సీజన్ లో మండలంలో వెయ్యి టన్నుల యూరియా పంపిణీ చేస్తే ఈ సీజన్లో ఇప్పటికే సుమారు 13 వందల టన్నుల యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు. పెద్ద రైతులు యూరియా బస్తాలు నిల్వ చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులకు బస్తాల కొరత ఏర్పడుతుందని, నిల్వ చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేసి ,సన్నవడ్లకు బోనస్ ఇచ్చిందని గుర్తు చేశారు. తమ ఉనికిని చాటుకోవడానికి టిఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్లా చక్రపాణి, మారేపల్లి రవీందర్ ,చిందం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, అబ్బు ప్రకాష్ రెడ్డి ,శానం కుమారస్వామి , రాజకుమార్ , రాజు, మార్కండేయ శంకర్ రమేష్ చంద్రయ్య బాసని రవి భాస్కర్ ,శంకరాచారి ,కటయ్య ,సాదు నాగరాజు, రాము, కుమారస్వామి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కుశ్నపల్లి హై స్కూల్లో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా చెలామణి అయ్యారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించారు. విద్యార్థులు అచ్చం తమ ఉపాధ్యాయుల వలే హావభావాలు పలికిస్తూ, అభినయిస్తూ పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బచ్చన్నపేట సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం లబ్ధిదారులకు అందజేయడం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు,అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, కంసాని మహేందర్ రెడ్డి, కోయడి శ్రీనివాస్ గౌడ్, ఎండి షబ్బీర్, రాజుపేట గోపాల్ పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బచ్చన్నపేట సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మూల రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ మృతునికి నివాళులర్పించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు. సీనియర్ నాయకులు రాజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఆయన వెంట బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి. ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు. యువజన నాయకులు మల్యాల అఖిల్ మాల. గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి. ఎండి ఇస్మాయిల్. భూపాల్ రెడ్డి. బడేకోల్ శ్రీనివాస్ రెడ్డి. పిఏసిఎస్ సి మాజీ వైస్ చైర్మన్ బెజది సిద్ధులు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి. స్నేహితులు మట్టి శ్రీనివాస్. మల్యాల బాల్ నరసయ్య. పోచంపల్లి శ్రీనివాస్. పిల్లి ఆంజనేయులు. ఆకుల శ్రీనివాస్ ఉన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన కాంగ్రెస్ నాయకుడు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొత్తగూడెం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయింది. మండల కేంద్రంలోని రైతులు పంట పొలాలకు, పత్తి చేలకు వెళ్లాలన్నా ఇదే దారి కావడం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా ఈవిషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు తోట శ్రీనివాస్ పటేల్ దృష్టికి తీసుకురావడం ఆయన స్పందించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు జేసీబీ ఏర్పాటు చేసి, ట్రాక్టర్లతో మట్టిని తరలించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. భారీ వర్షానికి పడిన గండిని మూయించారు. పత్తి చేలకు, పొలాలకు రాకపోకలు పునరుద్ధరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ పటేల్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**ఖానాపూర్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** పట్టణంలోని లిటిల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు విద్యాబోధనలో పోటీపడ్డారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పడాల ప్రభాకర్ మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచన సరళి బోధన పద్ధతులను అనుసరించి విద్యార్థుల భవిష్యత్తుపై ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తోపాటు ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## గురుబ్రహ్మ అవార్డు అందుకున్న మామిడి పృథ్వి



**శాయంపేట ,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని నవోదయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జయ ప్రకాష్ నారాయణ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డును అందు కున్నాడు. పృథ్వి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవం ,ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారు ఏర్పాటు చేసిన ఎక్స లెన్స్ అవార్డు 2025 -26 కు గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉన్న దని అన్నారు. అవార్డుకు ఎంపిక చేసిన రామానుజన్ ఫౌండేషన్‌కు మరియు అవార్డు అందించిన జయప్రకాశ్ నారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయకుడి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఎస్సై దాసరి సుధాకర్

**టేకుమట్ల సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రులు గురువారం తో పూర్తి అవుతున్నాయని అనంతరం ఎస్సై మాట్లాడుతూ శుక్రవారం ఉదయం పూజ చేసి గణపతినీ కదిలించి లడ్డు వేలం దేవునీ ఊరేగింపు చేసుకోవాలని,గ్రామాలలో వినాయక మండపలలో విగ్రహాలు సాయంత్రం ఆరు గంటలవరకు వాహనంలో ఎక్కించుకొని ప్రశాంతంగా తొమ్మిది గంటల వరకు ఊరేగింపు చేసుకొని నిమజ్జనం కోసం వెళ్ళండి,, ఎక్కడ ఎవరు డీజే బాక్స్ లు పెట్టడానికి అనుమతి లేదు, వినాయక విగ్రహం ట్రాక్టర్లు పెట్టినప్పుడు ఎటు పడిపోకుండా గట్టిగా తాళ్లతో కట్టండి ట్రాక్టర్లో ఎవరైనా ఒకరు లేదా ఇద్దరు పెద్దవాళ్ళు మాత్రమే ఉండాలి పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఎక్కించవద్దు . ఊరేగింపు సమయంలో ట్రాక్టర్ ఆగినప్పుడు కదిలినప్పుడు చూసుకోవడానికి ఇరువైపులా పెద్దవాళ్ళు కనీసం ఒకరు లేదా ఇద్దరు రెండు వైపులా ఉండవలెను గ్రామంలో కరెంటు వైర్లు డిష్ వైర్లు చేతులతో తీయకూడదు ఏదైనా పొడగటి కర్ర పొడి కర్రతో పైకి లేపి ముందుకు కదలవలెను ట్రాక్టర్ ఇంజన్ డబ్బా మధ్యలో పిల్లలు గాని పెద్దలు గాని ఎవరు నిలబడవద్దు ట్రాక్టర్ డ్రైవర్ పక్కన కూడా ఎవరు కూర్చోవద్దు ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపరాదు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు అందరూ సంతోషంగా పండుగ వాతావరణం లో చేసుకున్నారనీ, నిమజ్జనం కూడా సంతోషంగా చేసుకోవాలని ఎవరు ఎలాంటి గొడవలు పడవద్దు అని టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపారు.

## ఏరియా సింగరేణి గనులకు జాతీయస్థాయి అవార్డులు




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని,ఆర్కే న్యూటెక్ గనులతో పాటు రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్జీ ఓ సి-1 ఎక్స్ టెన్షన్,ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి గనులు గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్‌ను సాధించి గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ చైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ అవార్డులను అందుకున్నారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. బొగ్గు గని పనితీరు,రక్షణ చర్యలు,నిర్వహణ, సౌకర్యాలు,పర్యావరణహిత చర్యలు,కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది.ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు.ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది.సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం జరిగింది.దీనిపై చైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు,కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్,ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పాఠశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలను పూలమాలతో అలంకరించిన విద్యార్థులు
- ఉదయం నుండి సాయంకాలం వరకు సంస్కృతిక కార్యక్రమాలు
- గురువులను పూలదండలతో శాలువాలతో సన్మానించిన విద్యార్థులు



**గూడూరు,సెప్టెంబర్04(జనంసాక్షి):** ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది.ఈ సంవత్సరం సెప్టెంబర్ 5న, మీలాద్ ఉల్ నబీ పండగ సెలవు సందర్భంగా మండలంలోని అనేక పాఠశాలలో గురువారం గురుపూజోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగామండలంలోని అనేక పాఠశాలల్లో విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో అలంకరించడంతో పాటు ఉదయం నుంచి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా తమకు విద్యను నేర్పిస్తున్నటువంటి గురువులను పూలదండలతోనూ శాలువాలతోనూ సన్మానించడం జరిగింది. గురువుల లేనిదే తమ జీవితాలు లేవని,తమ అభివృద్ధికి ఉపాధ్యాయులు క్రొవ్వతిలా కరిగిపోతూ విద్యార్థులు దీపంల వెలిగే విధంగా కృషి చేస్తారని గుర్తు చేసుకున్నారు.ఈ భూమి మీద ఉన్నటువంటి అత్యంత ఉన్నతమైనటువంటి బంధాల్లో గురు శిష్యుల బంధం ఎంతో ఉన్నతమైనదని,అందుకు గుర్తుగానే గురుబ్రహ్మ, గురువిష్ణు,గురుదేవో, మహేశ్వర, గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అనేటువంటి శ్లోకం వచ్చిందని, ఈ విధంగా గురువులను సన్మానించుకునే అవకాశం రావడం మాఅదృష్టం అంటూ విద్యార్థులు తెలియజేశారు. సన్మానాలను అందుకున్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ బోధించే విద్యలను స్వీకరించి శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థానంలో నిలిచి, తల్లిదండ్రులకు గురువులకు చదువుకున్న పాఠశాలకు తమ సొంత గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జె. రవికుమార్, షాహిదాలి,లక్ష పతి,ఫరూక్,ఏ.సుజాత, సత్యనారాయణ,మంగీలాల్, ఎస్. రవిచంద్ర,మండల వెంకటేశ్వర్లు, ఆనంద్,జగ్గయ్య,ఏం.రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నిమజ్జనం సందర్బంగా జాగ్రత్తలు తీసుకోవాలి

**– బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు**



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** నిమజ్జనం సందర్బంగా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక నిమజ్జనం శాంతియుతంగా, భద్రంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. అనుమతి లేని ప్రదేశాల్లో, లోతైన నీటిలో నిమజ్జనం చేయవద్దన్నారు. శోభాయాత్రకు ఉపయోగించే వాహన కండిషన్ బాగుండేలా చూసుకోవాలన్నారు. వాహన డ్రైవర్ మద్యం సేవించకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా నడపకుండా చూడాలన్నారు. ఊరేగింపు సందర్భంగా డిజెలకు అనుమతి లేదన్నారు. బాణాసంచా కాల్చడంపై నిషేధం ఉందని ఆజ్ఞలను ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నిమజ్జనం కోసం వెళ్లే దారిలో పోలీసుల సూచనల ప్రకారం ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి నిమజ్జనానికి రావద్దని, అలాంటి వారిని గమనించిన వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్న వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. జనం ఎక్కువగా గుంపుగా ఉండవ ద్దని, కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూ సుకోవాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధు లు గుంపులో తప్పిపోకుండా జాగ్రత్త పడాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా పోలీసుల సూచనలు పాటించకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మూడూ సమానంగా కాపాడాలని అన్నారు.

# మండల కేంద్రంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం

**పర్వతగిరి సెప్టెంబరు04 (జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని, అలాగే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మండల కేంద్రం లోని ఎంపీడీవో సమావేశ మందిరంలో స్థానిక ఎంఈఓ గాయపు లింగా రెడ్డి అధ్యక్షుతన గురువారం ముందస్తుగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరు కావలసి ఉండగా, అనివార్య కారణాల వలన రాలేకపోయారు. విశిష్ట అతిథులుగా మండల అభివృద్ధి అధికారి శంకర్ నాయక్, స్థానిక తహసిల్దార్ టి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. అన్ని శాఖలు, అన్ని వ్యవసలు సక్రమంగా పనిచేస్తున్నాయి అంటే దానికి ప్రథమ గురువు ఉపాధ్యాయుడేనని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని గణనీయంగా అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేయాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మండల స్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించడం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా శాలువా, గజమాలతో సత్కరించి అభినందించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 1.ఆచార్య ప్రద్యుమ్న గెజిటెడ్ హెడ్మాస్టర్ చౌటపల్లి, 2.డి. నరసింహారావు, స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏనుగల్, 3.ఆర్. అశోక్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి, 4.ఎం .విశ్వనాథ శర్మ స్కూల్ అసిస్టెంట్, జెడ్పిహెచ్ఎస్ కొంకాపాక, 5.సిహెచ్ సోమేశ్వర్ స్కూల్ అసిస్టెంట్ యుపిఎస్ అన్నారం షరీఫ్, 6.ఈ. జగదీశ్వరి స్కూల్ అసిస్టెంట్, ఎంపీయుపిఎస్ బూరుగుమళ్ల, 7.ఏ. వెంకట రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఎం.పి ఎస్.ఎస్ పర్వతగిరి, 8. మహమ్మద్ పాషా జెడ్పిహెచ్ఎస్ కొంకపాక, 9.ఎస్. విజయలక్ష్మి పిఈటి జెడ్పిహెచ్ఎస్ ఏనుగల్, మండల విద్యా శాఖ అధికారి గాయపు లింగారెడ్డి అధ్యక్షతన విశిష్ట అతిథులు, పలువురు ఉపాధ్యాయులచే సన్మానం పొందారు. ఈ కార్యక్ర మంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- మండపాల వద్ద అన్నప్రసాదాలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** పట్టణంలోని గణేష్ మండపాలలో శ్రీ విఘ్న వినాయక గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహి స్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని ఆయా మండపాలలో కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహిళలు పాల్గొన్నారు. అలాగే అన్న ప్రసాదాల వితరణ చేశారు. వేరు వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ఆయా మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# ఆలయ హుండీ లెక్కింపు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ రాజరాజేశ్వర స్వా మి ఆలయ హుండీ గురువారం లెక్కించారు. ఆలయ హుండీ పంచనామాలో 26,204 రూపాయలు నగదు వచ్చినట్లు హుండీ పర్యవేక్షణ అధికారి ముక్త రవి తెలిపారు. ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి జి బాపురెడ్డి, ఆలయ అర్చకుడు శ్రీరాంబట్ల వేణుగోపాల్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. దేశ విద్యా వ్యవస్థకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన జీవించిన కాలంలో ఎక్కువ భాగం దేశం విద్యాభివృద్ధి సాధించాలని ఆకాంక్షతో ముందుకు సాగారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలు అందించిన ఘనత అధ్యాపక వర్గం నుంచి సర్వేపల్లి రాధాకృష్ణన్ కు దక్కుతుందని కొనియాడారు. ఆయన మార్గంలో నడవవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కూడా మాట్లాడారు. విద్యా వ్యవస్థలో గురువు పాత్ర గురించి కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చినా తరగతి గదిలో ఉపాధ్యాయుడు ప్రత్యక్షంగా బోధించే తీరుకు ప్రత్యామ్నాయం లేదని ఓ విద్యార్థి మాట్లాడడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రేష్మ, మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందివిద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం ఇంచార్జి డిఎంహెచ్ఓ అనిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సుచరిత, ఆర్బిఎస్కె మెడికల్ ఆఫీసర్ శిరీష వైద్య శిబిరం నిర్వహించారు. బాలికలకు వైద్య పరీక్షలు చేసి సీజనల్ వ్యాధులపై అవగాహనా కల్పించారు. జ్వరాల బారిన పడిన బాలికలకు మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



గూడూరు,సెప్టెంబర్04(జనంసాక్షి): గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కటి విద్య బోధనను తోటి విద్యార్థులకు అందించి, వారికున్న అనుభవం పట్ల తమ నైపుణ్యాలను అందించారు.విద్యార్థులు ప్రిన్సిపాల్ గా,వివిధ సబ్జెక్టుల అధ్యాపకులుగా,పీడీ, లైబ్రేరియన్,సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ల కళాశాల క్లాసులను ఎవరి హొదాకు వారు తగినట్టుగా విజయవంతంగా నిర్వహించారు.తదనంతరం తమకు బోధించే ఆధ్యాపకులను సన్మానించుకున్నారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు,సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన బిజెపి నాయకులు



**బచ్చన్నపేట సెప్టెంబరు 4 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రానికి నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మమతా బాయ్ ని బిజెపి నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ వెంకట రెడ్డి,దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్,మండల పార్టీ ప్రెసిడెంట్ బంగారు మహేష్, జలంధర్, పెద్దటి కేషయ్య, పడిగల సాయి, సీఎం సుదర్శనరాజు, కక్కెర్ల గణేష్, కంటెం బాలరాజు , పురాణం రాంబాబు,జంజీరాల కిషన్, ఈ ధులకంటి మహేందర్ రెడ్డి, భరత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో విలువ

- విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి
- రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 04(జనంసాక్షి):** చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ నిర్వహణ కోసం జనని ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజా బుధవారం వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందించేందుకు జనని ఫౌండేషన్ అధినేత రాజా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువుకొని లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకొని కన్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

## భారీ వర్షానికి దెబ్బతిన్న సోయా పంట

- ఆందోళనకు గురవుతున్న రైతులు



**బాసర, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి పండించిన సోయా పంటకు ఇటీవల కురిసిన భారీ వర్షాలు దెబ్బతీశాయి. మండల కేంద్రమైన బాసరలోని టాక్లి లో గల వాగు పరివాహక ప్రాంతాల్లోని పంట చేనులలో నీళ్లు భారీగా చేరిపోయాయి. దీంతో సోయా పంట దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్ట పోయారు. పంట చేతికి వచ్చే సమయంలోనే వర్షంతో నష్టం వాటిలిందని రైతు లు వాపోతున్నారు. బాసర ఏఈఓ వినోద్ నష్టపోయిన సోయా పంటలను పరిశీ లించి వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఎకరానికి 30000 చొప్పున పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఈయన వెంట రైతులు యోగేష్, గంగాధర్, రైతులు , గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**కడెం సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కడెం మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం రోజున ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సాం స్కృతిక కార్యక్రమాలతోపాటు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి పిల్లలకు పాఠాలు బోధించి స్వయం పాలనాదినోత్సవాన్ని నిర్వహించారు. మండల విద్యా అధికారిగా విస్మయ వినీత్, కరస్పాండెంట్ గాడి అక్షిత్, ప్రిన్సిపల్ గా ఎం చరణ్ తేజ, పిఈటి గా తక్కల్ల అయాన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.

# ఆశా వర్కర్లు పోరాటాలకు సిద్ధం కావాలి

- ఆశ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి పిలుపు




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 04(జనంసాక్షి):** ఆశ వర్కర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం ఎటునాగారంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా 3వ మహాసభలు మడే శ్రావ్య, బొగ్గం సరిత అధ్యక్షతన జరిగాయి. మహాసభ ప్రారంభానికి ముందు బస్టాండ్ నుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పి జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం స్కీంకు నిధులు తగ్గిస్తూ ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా కార్మిక చట్టాలకు దూరం చేసే విధంగా కార్మిక చట్టాల సవరణకు పూనుకుందని ధ్వజమెత్తారు. ఆశ వర్కర్లను పారితోషికాల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడి గురి చేస్తున్నాయని అన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశ వర్కర్లకు 26,000 కనీస వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం వెంటనే చెల్లించాలని అన్నారు. ఏ విధంగా ఆశ వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కమిషనర్ హామీ ప్రకారం యూనిఫార్మ్స్, అంత్యక్రియల ఖర్చులకు సంబంధించిన జీవో, ప్రమాద బీమా జీవో వెంటనే విడుదల చేయాలని అన్నారు. పారితోష్కాల పద్ధతిని రద్దుచేసి ఫిక్స్ వేతనం నిర్ణయించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్, ఇలా ఉపాధ్యక్షులు కొప్పుల రఘుపతి, కట్ల నరసింహ చారి, గుండెబోయిన రవి గౌడ్, మడే రవి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సరోజన, కే సమ్మక్క, ఆశ యూనియన్ నాయకురాలు అరుణ, కాలిక, కాసింబి, ప్రభావతి, రజిత, దేవి, పాప, రమాదేవి సుమారు 300 మంది పాల్గొన్నారు.

# కుడికాలువ ద్వారా సాగునీరు అందించిన ఘనత కడియందే

- కుడి కాలువ కోసం సొంత ఖర్చులతో సర్వే చేయించా
- గతంలో తాటికొండ వరకు సొంత ఖర్చులతో కాలువ నిర్మించాను
- వల్లభరాయి చెరువు నింపి సాగునీరు అందించా
- మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** కుడికాలు ద్వారా వివిధ గ్రామాలకు సాగునీరు అందిం చిన ఘనత మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికే దక్కుతుందని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామపరిధిలో ఉన్నటువంటి మల్లన్న గండి కుడికాలువ ద్వారా సాగునీరు అందించేందుకు నిర్మిం చిన కుడి కాలువపనుల ప్రారంభం,నీటివిడుదల కార్య క్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య హాజరై సాగు నీటిని విడుదల చేశారు. ఈ సమా వేశంలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కుడి కాలువ మంజూరు కాకముందు రైతులు సాగునీరు లేక ఇబ్బం ది పడుతున్నారు అని తెలిసి సొంత ఖర్చులతో మల్లన్నగండి నుండి తాటికొండవరకు కాలువ నిర్మించి రైతులకు వల్లబురాయి చెరువు ద్వారా సాగునీరు అందించడం జరిగింది అన్నారు. ఆ తర్వాత తాటికొం డతో పాటు ఇతరగ్రామాలకు కూడా తాగునీరు అందిం చాలని ఉద్దేశంతో కడియం శ్రీహరి 29 కోట్లతో కుడి కాలువ మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పనులను రాపోలు మధుసూదన్ రెడ్డి త్వరితగతిన పనులు పూర్తి చేసి, ఎమ్మెల్యే, ఎంపీ చేతులమీదుగా సాగునీటి విడుదల చేయడం సంతోష మన్నారు.

## లంబాడీల శాంతి ర్యాలీకి ఆహ్వానం



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ను వారి క్యాంప్ కార్యలయంలో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి సుప్రీంకోర్టులో లంబాడి లపై కోయ గోండు నాయకులు వేసిన కేసు విషయమై ప్రభుత్వ వైఖరి తెలుసుకునేందుకు చర్చలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ ను మెమొరాండం ఇచ్చి ఈనెల 9న వరంగల్ జిల్లాలో జరిగే లంబాడీల శాంతి ర్యాలీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగింది ఈ సమావేశంలో లంబాడీ జెఎసి నాయకులు జై సింగ్ రాథోడ్ జాటోత్ కిషన్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజన తీగలమధ్య వైర్యం సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని కొంత మంది ప్రయత్నాలు చేస్తున్నారని అన్నదమ్ముల కలిసి మెలిసి ఉంటున్న గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి లంబాడిల ఎదుగుదలను ఓర్వలేక కావాలనే లంబాడిలను అవమానపరచడానికి జరుగుతున్న ప్రయత్నాలు మానుకోవాలను వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ జేఏసీ నాయకులు వీఎన్ నాయక్ బానోత్ వెంకన్న నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్ మరిపెడ మాజీ సర్పంచ్ పనుగోత్ రాంలాల్ తేజవత్ శంకర్ భూక్యా చౌహాన్ భానోత్ మంగీలాల్ నాయక్ దాస్రు నాయక్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆత్మీయు మిత్రుల ఆర్థిక సహాయం

**ముధోల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మండల కేంద్రమైన ముధోల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-2006 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని గురువారం కుటుంబీకులకు అందజేశారు. మండల కేంద్రంలోని కోట్ గల్లీకి చెందిన రాజేశ్వర్ బాల్యమిత్రుడు ఇటీవలే మృతి చెందాడు. దీంతో చిన్ననాటి మిత్రుడు మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ప్రతి ఒక్కరికి తోచినంత రూ .11వేలను పోగు చేసి అంత్యక్రియలకు అందజేశారు. ప్రతి ఒక్కరు కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. ఆపత్కాలంలో ఆత్మీయులు ఆదుకున్న తీరును గ్రామస్తులు అభినందిస్తున్నారు. చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబాలను పరామర్శించి భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా నిలుస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



## సింగరేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు సింగరేణి పాఠశాలలో గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ .. మధురమైన విద్యార్థి జీవితం లో ఉపాధ్యాయుల ప్రేరణ, మార్గదర్శకత్వం ఎంత ముఖ్యమో చెప్పలేమని అని . వారు మనలో ఉన్న ప్రతిభను వెలికి తెచ్చి, మంచి వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో వారు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది. వారి ఆశయాలతో మద్దతుగా విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటారన్నారు .ఈ కార్యక్రమములో భాగంగా ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువల తో సన్మానించారు. రాబోయే సంవత్సరం రిటైర్ అవుతున్న సి. హెచ్ ఝాన్సీ రాణి, అన్నమ్మ, స్వామి, కొమురయ్య, ఫణి కుమారి, ఉపాధ్యాయులను జిఎం శాలువ మెమొంటో తో సన్మానించారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు, జిఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తమ అభినందనలను తెలిపారు.ఈ కార్యక్రములో ఎస్ఓ టు జిఎం ఎస్.కవీంద్ర , పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి .హెచ్ ఝాన్సీ రాణి .ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కంపేటలో ఉచిత వైద్య శిబిరం



**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** మండలంలోని అక్కంపేట గ్రామం పోచమ్మ సెంటర్ వద్ద బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 20 మందికి బీపీ, 12 మందికి షుగర్ 26 మందికి ఇతర జబ్బులను గుర్తించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు . జ్వరంతో బాధపడుతున్న 11 మందికి రక్త నమూనాలు సేకరించి మందులను అంద చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్వాతి మాట్లాడుతూ గ్రామస్తులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు ఆరోగ్యం క్షీణించినట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు. అనిల్ కుమార్ హెల్త్ సూపర్వైజర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపయ్య శోభాయాత్రకు ఏరియా జిఎంకు ఆహ్వానం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 04(జనంసాక్షి):** పట్టణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గణ నాథుడి శోభా యాత్రకు మందమర్రి ఏరియా జి.ఎం. రాధాకృష్ణను కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు. పట్టణంలోని మండపాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు ఆయా పుర వీధుల గుండా శోభాయాత్రగా బయల్దేరి రాజీవ్ చౌక్ నుండి గోదావరి నదికి నిమజ్జనానికి బయల్దేరుతాడని జి.ఎం. కు వివరించారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.ఎం.ను శాలువాతో సత్కరించారు. నవరాత్రులు భక్తుల నుండి విశిష్ట పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యను ఘనంగా శోభాయాత్రగా నిమజ్జనానికి తీసుకెళ్లాలని మండపాల నిర్వాహకులను కమిటీ సభ్యులు గాండ్ల సమ్మయ్య, పెద్దపల్లి ఉప్పలయ్య కోరారు.

## విద్య సులభతరం కావడానికి ఎంతో దోహదపడతాయి

- తాహసిల్దార్ తోట రవీందర్



**మంగపేట సెప్టెంబర్ 04(జనంసాక్షి):** విద్యార్థులకు విద్య సులభతరం కావడానికి ఎంతో కృత్య మేళాలు ఎంతగానో దోహదపడతాయి అని తహసిల్దార్ తోట రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కృత్యమేలను మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు కృత్యమేళ లతో హాజరయ్యారు. ఈ కృత్యమేళ సుమారు 150 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాహసిల్దార్ తోట రవీందర్ హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు సులభతరంగా బోధించడానికి కఠినమైన అంశాలను అర్థమయ్యే రీతిలో వివరించుటకు ఈ ఎగ్జిబిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక మాట్లాడుతూ కృత్యమేలలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ప్రతి సబ్జెక్టు నుండి రెండు చొప్పున ప్రత్యేక ఎగ్జిబిట్లను ఎంపిక చేసి మొత్తాన్ని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని వారన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయిస్తా..!

**- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4(జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరు చేయిస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎంపీడీవో కోట ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కల ఎంతో ముఖ్యమని, ఆ కల నెరవేర్తే అంతకంటే వేరే గొప్ప ఏముంటుందని అన్నారు. ఇందిరమ్మ ఏళ్ల కింద మంజూరైన ఐదు లక్షలతో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం మరో లక్ష రూపాయలు రుణ సహాయం కింద అందిస్తుందని అన్నారు. ఇందుకోసం గ్రామ కార్యదర్శులు, ఇతర సిబ్బంది సహాయం తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మలబ్దారులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలో 700 ఇండ్లు నిర్మాణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో కోట ప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారులు 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఒకసారి ఇంటి నిర్మాణం కోసం మార్కౌట్ చేసిన తర్వాత స్థల మార్పిడి కుదరదని పేర్కొన్నారు. లబ్ధిదారులకు బిల్లులను దఫాలవారీగా వెంట వెంటనే చెల్లించబడతాయని, ఈ విషయం గుర్తుంచుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుల్ల అశోక్, గన్నారం మాజీ సర్పంచ్ దోతుల శ్రీనివాస్, పంచాయతీల కార్యదర్శి లు, ఇందిరమ్మ లబ్దారులు పాల్గొన్నారు.



## గణపతుల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి : ఎస్సై సూరి

- 110 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**మంగపేట సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా ఉన్న గణ నాథుల విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని గణనాథుని నిమజ్జనం శోభాయాత్రను పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి వెల్లడించారు. మండల వ్యాప్తంగా 125 గణ పతి మండపాల ఏర్పాటు చేస్తూ నిర్వాహకులు ఆన్లైన్ అనుమతులు పొందాలని వాటిని పోలీస్ శాఖ తరపున జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షిస్తున్నట్లు వారు తెలిపారు. నేడు మండలంలోని గణపతి ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏటూరు నాగారం బుల్లెకట్ట గోదావరి బ్రిడ్జి, నంసింహసాగర్ లోని (నరసింహసాగర్ ప్రాజెక్ట్) లలో ఏర్పాట్లను పూర్తి చేసి గట్టి బందోబస్తును చేపట్టినట్లు వారు తెలిపారు. అలాగే మండ ల వ్యాప్తంగా నిర్వహించనున్న గణనాథుని శోభాయాత్ర నిర్వహణలో 110 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే నిమజ్జనం రోజు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐబి, మత్స్య శాఖ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన రూట్ మ్యాప్ ద్వారానే విగ్రహాలను తరలించే విధంగా చర్యలు చేపట్టామని నిర్వాహకులు ఏర్పాటు చేసుకునే ట్రాక్టర్లు అధిక వేగంతో వెళ్లకూడదని వారు హెచ్చరించారు.

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ భవిష్యత్తు

- సి.ఐ కుమారస్వామి



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని గన్నారం తెలంగాణ గిరిజన బాలికల కళాశాల (సిర్పూర్టి) లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఇస్గాం సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలు, అట్లాస్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గురుకుల విద్యాలయాలు విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. గతంలో పేద విద్యార్థులకు మంచి ఉన్నత విద్య అందుబాటులో ఉండేది కాదని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు పూర్తిగా విద్య పైనే శ్రద్ధ పెట్టి చదివితే ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్గాం సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రమ్యకృష్ణ, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద మహిళలకు చీరల పంపిణీ

- గణపతికి కుంకుమార్చన పూజ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపం వద్ద కంది శంకర్ రెడ్డి వినోద దంపతుల కుమారుడు కంది విజయపాల్ రెడ్డి -స్వాతి దంపతులు 100 మంది మహిళలకు గురువారం చీరలను పంపిణీ చేశారు.అలాగే కాలనీవాసులు గణపతి మండపం వద్ద వినాయకుడికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పులి రమేష్ స్వప్న దంపతులు, ఇళ్ల సూరయ్య, గోడిశాల సురేందర్, ముదురు రమేష్, నరిగే శివరాజు, రాజు, చంద్రమౌళి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగూడెం గ్రామంలో వైద్య శిబిరం

- పరిసరాల పరిశుభ్రత పాటించాలి
- మండల వైద్యాధికారి సందీప్

**మహాముత్తారం సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు మన దరి చేరవని మండల వైద్యాధికారి సందీప్ సూచించారు. గురువారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో మండల వైద్యాధికారి సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 52 మందికి ఓపీలు చూసి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగు జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటింటికి మీ ఇంటిలో మరియు ఇంటి చుట్టూ దోమలు ఈగలు రాకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వర్షాకాలం వైరల్ ఫీవర్ సంబంధిత రోగాలు రాకుండా ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మీరు త్రాగే త్రాగునీరు వేడి చేసుకుని చల్లార్చి వడపోసి త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిమార్జన ఏర్పాట్లను పరిశీలించిన

- మంచిర్యాల ఎసిపి ప్రకాష్



**లకెట్టిపేట, సెప్టెంబరు 04 (జనంసాక్షి):** గణేష్ శోభయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పరిసర ప్రాంతాల్లో గణేష్ నిమర్జన వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మాంచిర్యాల ఎసిపి ప్రకాష్ అన్నారు. లక్షెట్టిపేట పట్టణ గోదావరి నది వద్ద నిమార్జన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గణేష్ నవరాత్రుల అనంతరం మండపల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం రోజు పూజ కార్యక్రమం లు త్వరితగతికన పూర్తి చేసుకొని విగ్రహాలు ను శోభయాత్ర నిమజ్జన ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని, సమస్యాత్మక ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో అన్ని రకాల భద్రత, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలపై వెళ్లే వారిపై రంగులు చల్లకూడదని, విగ్రహాల ఎత్తును బట్టి నిర్దేశించిన స్థానాలకు విగ్రహాలను తీసుకు వెళ్లాలని, శోభాయాత్ర సమయాల్లో విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లలను గోదావరి, చెరువుల వద్దకు నిమార్జనానికి తీసులెల్లకూడదని, నీటిలో నేరుగా ఎవరు దిగకూడదన్న విషయాలు మండపాల నిర్వాహకులకు తెలియజేయాలని అధికాయులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి, ఎస్సై సురేష్, తహసీల్దార్ దిలీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ ఉన్నారు.

## బోజేర్వు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4(జనంసాక్షి):** మండలంలోని బోజేర్వు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ఎర రవీందర్, ఉపాధ్యాయులు విజేందర్ రావు, పరమేశ్వర్, రాజు, రమేష్ ,శ్వేతాశ్రీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో విద్యార్థులు పయనించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**టేకుమట్ల సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** టేకుమట్ల మండలం లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లకు పైగా దోచుకున్నమీరా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తార కొంచెమైనా సిగ్గుండాలి.. రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి వారి ఆత్మగౌరవం నిలబెట్టింది సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈరోజు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్న నియోజకవర్గంలోని టేకుమట్ల మండల కేంద్రంలో సొంతిల్లు బాగున్నాయా, అమ్మా అన్న ఎమ్మెల్యే మాచర్ల సంధ్య రాజేష్, మాచర్ల మౌనిక - శ్రీధర్ కొలుగూరి ప్రియాంక సునీల్ ఇళ్లకు వెళ్ళిన ఎమ్మెల్యే. అవినీతి సొమ్మును ఎలా పంచుకోవాలో తెలియక పంచాయతీలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం.. యూరియా కొరత రావడం కేంద్రం వైఫల్యమే.. కేంద్రం చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి యూరియా ఇచ్చేది మీరు.. పంచేది మీరు.. బద్నాం అయ్యేది మేము.. యూరియా ఇస్తే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సపోర్టు చేస్తామని బీఆర్ఎస్ మాట్లాడడం విడ్డూరంగా ఉంది వరదలకు మన ప్రాంతం నష్టపోతే కేంద్రం నుండి నిధులు తేలేక పోతున్నారు రాష్ట్ర బిజెపి నేతలు యూరియాపై కేంద్రం ఆడుతున్న నాటకాలను తెలంగాణ ప్రజలు, రైతులు గమనించాలి. గత ప్రభుత్వం ప్రజలకు ఏదైనా చేస్తే కమీషన్ ఎంత వస్తుందని ఆలోచించేది.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఒక్క రూపాయి కమీషన్ లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లో సొంతిల్లు కట్టుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్న లబ్ధిదారులు మేము జీవితంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు.. ఇందిరమ్మ సొంతిల్లు నిర్మించుకున్న వారి ఇళ్లలో ఆతిథ్యం స్వీకరించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి ఎంపీ ఓ సురేష్ హౌసింగ్ పీడీ లోకి లాల్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జిల్లా నాయకులు కత్తి సంపత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య మోతే రాజమౌళి మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పెరుమళ్ళ మొగిలి కొయ్యల చిరంజీవి కోరే చందు కుర్రే మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని తల్లిదండ్రులకు అప్పగింత



**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని గూడెపహాడ్ పరిసర ప్రాంతంలో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని ఆత్మకూరు పోలీసులు తల్లిదండ్రులు అప్పగించిన సంఘటన ఆత్మకూరు మండలం లో జరిగింది. వివరాలకు వెళితే మండలంలోని గూడెపహాడ్ పరిసర ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే ఆత్మకూరు పోలీసులు అతనిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అతని విచారించగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో అతడు వేసుకున్న టీ షర్ట్ పై అతని పేరు అతని ఫోన్ నెంబర్ ఉండడంతో ఆత్మకూరు పోలీసులు అట్టి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కువచ్చి అతని పేరు అక్రమ్ షేక్ అతడి నివాస ప్రాంతం హైదరాబాద్ గా తెలపగా అతను కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్నాడు. అని చెప్పగా ఆ వ్యక్తిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## ప్రజా సమస్యలే నా జీవితం నిత్యం సేవ



**కాటారం సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కాటారం గ్రామపంచాయతీలోని అక్కపాక వాడలో దుంపల పద్మ ఇంటి ముందు బోరు మోటారు స్టాటరు చెడిపోవడంతో మాజీ ఎంపిటిసి సభ్యులు తోటజనార్ధన్ కు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి నూతనబోరు మోటర్ , స్టార్టర్ డబ్బాను ఇప్పించడం జరిగింది. గ్రామపంచాయతీలో వివిధ సమస్యల విషయంలో అనుభవం ఉన్న వ్యక్తి గా పదవి అయిపోయినా కూడా సొంత ఖర్చులతో ప్రజల అవసరాల కొరకు పని చేస్తూ నిత్యం ప్రజల్లో నివసిస్తున్నాడు. కొత్త మోటర్ , స్టార్టర్ , డబ్బాను ఇప్పించిన మాజీఎంపీటీసీ తోట జనార్దన్ కు ఆ కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లను బీసీఏ లో చేర్చాలి

**పెద్దవంగర సెప్టెంబర్ 04(జనంసాక్షి):** ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఎ లో చేర్చాలని వడ్డేకొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఒద్ది శ్రీను ముదిరాజ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ లో చేర్చుతామని హామీ ఇచ్చిన సంగతి మర్చిపోతే ఎలా అని మండలిలో తీన్మార్ మల్లన్న ముదిరాజ్ ల గురించి మాట్లాడడం హర్షించదగ్గ విషయమని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బీసీఏలో చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## 5-స్టార్ రేటింగ్ అవార్డును గెలుచుకున్న తాడిచర్ల ఓసిపి




**మల్హర్, సెప్టెంబర్ 04(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కేంద్రమైన తాడిచర్ల టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 01 ఓపెన్ కాస్ట్ గని 2023-2024 సంవత్సరానికి స్టార్ రేటింగ్ అవార్డు వేడుక సందర్భంగా భారతదేశంలోని బొగ్గు గనుల వార్షిక రేటింగ్లో 5-స్టార్ రేటింగ్ను పొందింది. బొగ్గు తవ్వకంలో దాని ఆదర్శప్రాయమైన పనితీరు, అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉండటంతో ఓపెన్ కాస్ట్ గనుల విభాగంలో 5-స్టార్ అచీవర్స్ బహుమతిని పొందింది.ఈ స్టార్ రేటింగ్ అవార్డు వేడుకను భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున ముంబైలోని ట్రైడెంట్ హోటల్లో నిర్వహించింది. ఈ అవార్డును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ప్రదానం చేశారు.ఈ అవార్డును టిజిజెన్కో తరపున బి. నాగ్య డైరెక్టర్ బొగ్గు లాజిస్టిక్స్, సి. జీవ కుమార్, చీఫ్ ఇంజనీర్ బొగ్గు, వాణిజ్య, పి. మోహన్ రావు,జనరల్ మేనేజర్ (గనులు) సగర్వంగా అందుకున్నారు.

## డిఈఓకి శుభాకాంక్షలు తెలిపిన

### టిఎస్ యూటీఎఫ్ నాయకులు



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 04(జనంసాక్షి):** నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న హెచ్ వీ ఎన్ పి దక్షిణ మూర్తిని టీ ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించుటకు , ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి మా వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లాలోని విద్యారంగా , ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డిఈఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శి పి మంజుల, హరి నాయక్ , మండలాల నాయకులు శ్రీకాంత్ , రాజశేఖర్, రెహమాన్, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

నేపధ్యంలో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జిడబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో గణేష్ నిమజ్జనం ప్రాంతాల వద్ద ఏర్పాట్లయిన సివిల్ పనులు, ఎలక్ట్రికల్ లైటింగ్, మత్స్య శాఖ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి ద్వారా నిర్వహించే ఏర్పాట్లకు ఖర్చు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు.అన్ని నిమజ్జనం ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.నగరంలోని20 ప్రధాన చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం 32 క్రేన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి వర్యుల సహకారం తో జి డబ్ల్యు ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశారమని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని, సుమారుగా 6 వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం చిన్న వడ్డపల్లి చెరువు వద్ద నుండి నిమజ్జనం ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా బసవరాజు కుమార్, కావేటి కవిత అన్ని డివిజన్ల కార్పొరేటర్ల, అధికారుల సహకారంతో నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. తగినంత లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, ఇంధనం, ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుధ్యం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగింది.జిల్లా మంత్రి కొండ సురేఖ సహకారం తో జి డబ్ల్యు ఎం సి తోపాటు, రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేయడం జరిగింది. సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఏడు వేలకు పైగా పెద్ద, చిన్న విగ్రహాలు కలిపి మొత్తంగా 15 వేల విగ్రహాలు నిమజ్జనం జరగనున్నాయని, సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తారని, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 15 చెరువులలో నిమజ్జనం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని, నేటి నుండి (శుక్రవారం) ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు అన్నానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఏడు క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట లోని గురజాల చెరువు, పర్వతగిరి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే నేపథ్యంలో షిఫ్టులవారీగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సహాయం కొరకు ప్రతి షిఫ్టులో 30 మంది ఉండేలా నియమించామని, జిల్లావ్యాప్తంగా 71 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి చెరువుకు ప్రత్యేక, నోడల్ అధికారులను షిఫ్టులవారీగా నియమించామని, జి డబ్ల్యు ఎం సి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు,, ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు, ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం. కలెక్టర్ మేయర్, కమిషనర్ లు ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువులను వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ఇట్టి కార్యక్రమం లో ఏసీపీ శుభం, కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత,మరుపల్ల రవి, సి ఎం హెచ్ ఓ డా రాజారెడ్డి, సిపి రవీందర్, డిసి సమ్మయ్య, ఈ ఈ సంతోష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సొంత నిధులతో బోరు మంజూరు

**అంబేద్కర్ కాలనీవాసుల కృతజ్ఞతలు**

**ముధోల్, సెప్టెంబర్ 04(జనం సాక్షి) :** మండల కేంద్రమైన ముధోల్ లోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్యే రామారావు పటేల్ సొంత నిధులతో బోరు మంజూరు చేశారు. సొంత నిధులతో బోరు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో ఎమ్మెల్యే ఇచ్చిన మాట కట్టుబడి బోరు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాటలతో కాకుండా చేతల్లో పనితనం చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సతీష్ రెడ్డి, బిడిసి మాజీ అధ్యక్షుడు గుంజలోళ్ళ నారాయణ, బిజెపి నాయకులు తాటివార్ రమేష్, బత్తినోళ్ల సాయినాథ్, మేత్రి సాయినాథ్, జీవన్, అంబేద్కర్ నగర్ పెద్దలు వాగ్మారే రామారావు, వాగ్మారే ప్రకాష్, కమిటీ సభ్యులు సుదర్శన్, పవన్, చంద్రకాంత్, కిరణ్, స్వప్నిల్, తదితరులు పాల్గొన్నారు.

# మూల మలుపులు.. ప్రమాద పిలుపులు

స్థానికులు చెబుతున్నారు. వాహనదారులు సమయానికి బ్రేకులు వేసుకోవడం వల్ల పెద్ద ప్రమాదాలు తప్పుతున్నాయని, కానీ ఎప్పటివరకు ఇలా తప్పించుకుంటాం అని వారు ప్రశ్నిస్తున్నారు.

అధికారులు వెంటనే స్పందించి చెట్లను కత్తిరించి రహదారిని పూర్తిగా క్లియర్ చేయాలి. లేకపోతే మరిన్ని ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరిస్తున్నారు. మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న రహదారి ఇది. అయినా అధికారులు ఇంతకాలం నిర్లక్ష్యం చేయడం విచారకరం. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సమస్యలు చిన్నవిగా కనిపించినా ప్రాణాలు బలిగొనే ప్రమాదం ఉందని గుర్తించాలి.ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడకూడదు. కాబట్టి సంబంధిత శాఖలు వెంటనే రంగంలోకి దిగి చెట్లను తొలగించి రహదారిని సురక్షితంగా మార్చడం అత్యవసరమని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక





**గూడూరు, సెప్టెంబర్04 (జనంసాక్షి):** 2025 సంవత్సరానికి గాను విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో పని చేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను ప్రచురించారు. ఇందులో గూడూరు మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు. గూడూరు మండలంలోని ఎంపీపీఎస్ వాగ్యతండాకు చెందిన దయ్యాల రవీందర్ ఎస్జిటి, ఎంపీపీఎస్ పాటిమీది గూడెం పాఠశాలకు చెందిన డాక్టర్ వి.గోపీనాథ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారిని ఎంఈఓ రవికుమార్ అభినందించారు.

# ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలని వినతి

**గిరిజన సంక్షేమ శాఖా అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి ని కలిసిన ఆదివాసీ ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.**



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 4(జనం సాక్షి):** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను బలోపేతం చేయడం లో తీవ్ర జాప్యం వహిస్తోందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా ఆరోపించారు. శుక్రవారం నర్సింహా మూర్తి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా అదనపు సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి పూల బొకే అందజేశారు. ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించి 12 ఏళ్ళు అయిందని, ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోనే సుమారు వంద పోస్టులు ఖాళీగా ఉన్నట్టు అదనపు డైరెక్టర్ విశ్వేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ఉన్న షెడ్యూల్ ప్రాంతంలో నాణ్యమైన విద్య పూర్తి స్థాయిలో ఆదివాసీ విద్యార్థులకు అందడం లేదని అన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. ఏజెన్సీ అలవెన్సెస్ తీసుకుంటూ తమ పిల్లల చదువుల కోసం జిల్లా కేంద్రాల్లో నుండి ప్రతి రోజూ రెండు వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ పేద ఆదివాసీ విద్యార్థులకు సరిగా బోధించడం లేదని విశ్వేశ్వర్ రెడ్డి కి వివరించారు. ములుగు జిల్లావెంకటాపురం మండలం లోని కలిపాక, పెదగొల్లగూడెం గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరని ఆయన దృష్టికి తీసుకెళ్లినారు. జి పి ఎస్ లల్లో పిల్లలు కూర్చోవడానికి బల్లల తో పాటు కనీసం గ్రీన్ బోర్డ్స్ కూడా లేవన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ విద్యార్థులకు నాసిరకం విద్య అందుతోందని తెలియజేసారు. కొన్ని చోట్ల నాసిరకం విద్యకు కూడా నోచుకోవడం లేదన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ సరిగా అందడం లేదని తెలిపినట్టు వివరించారు. పోషకాహారం అందక బాలికల్లో తీవ్ర రక్త హీనత సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించిన్నట్లు తెలిపారు. పోషకాహర లోపం తో ఆదివాసీ విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తోందని అన్నారు. ఐరన్, విటమిన్ బీ 12 అందక పోవడంతో బుద్ధి మాంద్యం, మతిమరుపు సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేసారు. కొంతమంది ఉపాధ్యాయులు సెల్ ఫోన్స్ వాడడం లోనే అధిక సమయం కేటాయిస్తూ ఉన్నారని, పాఠశాల పని వేళల్లో సెల్ ఫోన్ వాడరాదని జి ఓ జారీ చేయాలనీ కోరినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది తక్కువ ఉందని, విద్యార్థులకు తగ్గట్టుగా సిబ్బందిని పెంచాలని కోరినామని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదురు కుంటున్నట్టు తెలియజేసారు.. ఏజెన్సీ విద్యను పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు గిరిజన సంక్షేమ శాఖ కృషి చేస్తోందని సర్వేశ్వర్ రెడ్డి తెలిపినట్లు నర్సింహా మూర్తి అన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : డాక్టర్ సందీప్

**మహా ముత్తారం సెప్టెంబర్ 04( జనం సాక్షి) :** గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా మురుగునీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ సూచించారు. గురువారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో వైద్యం శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామంలో తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. గ్రామ ప్రజల సహాయ సహకారాలతో వారికి అర్థం చేయించి పరిశుభ్రంగా ఉంటే మనకే మంచిదని ఎలాంటి రోగాలు రావని మురుగునీరు నిలవకుండా చూసుకుంటే దోమలు ఎక్కువ రావని ఎక్కువ తయారు కావని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవెయ్యకుండా తగు సూచనలు గ్రామస్తులకు చేస్తే గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**అంబేద్కర్ సంఘం మండల కో కన్వీనర్ బొల్లంపల్లి కాంతారావు..**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 04 (జనం సాక్షి):** రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు వాయిదా పడటం గ్రామాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అంబేద్కర్ సంఘం మండల కో కన్వీనర్ బొల్లంపల్లి కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గురువారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల పరిపాలన పూర్తిగా కుంటుపడిందని తెలిపారు.ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అభివృద్ధి పనులు ఆగిపోవడంతో పరిశుభ్రత లోపం తీవ్ర స్థాయికి చేరిందని చెప్పారు.రోడ్లపై చెత్త మురికి నీరు పేరుకుపోతుండటం, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని విమర్శించారు.ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసర్లు సమర్థవంతంగా పాలన సాగించలేకపోతున్నారని,గ్రామ సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని కాంతారావు మండిపడ్డారు. దీంతో ప్రజా జీవనం మరింత దుర్భరంగా మారిందని అన్నారు. హైకోర్టు ఇప్పటికే సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఇకపై అలస్యం చేయకుండా ఈ నెలలోనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు అత్యవసరం.స్థానిక సంస్థలు బలోపేతం కాని పక్షంలో గ్రామీణాభివృద్ధి సాధ్యం కాదు.కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలి, అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం పోరాటం చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని ఈ ఎన్నికలకు లింక్ చేయకుండా, ముందుగా ఎన్నికలు జరిపి తర్వాత రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగించవచ్చని, లేకపోతే ఐదు సంవత్సరాలు వెనుకబడిపోతుందని బొల్లంపల్లి రాజు హెచ్చరించారు.